
# రైతు సమాఖ్య

[రిజిష్టర్డు నెం. 94/74]



ఆంధ్రప్రదేశ్

# ధాన్యోత్పత్తిదారుల మహాసభల

సంచిక

4 నవంబరు '76 విజయవాడ

రైతు సోదరులకు శుభాకాంక్షలతో—  ఫోన్లు : 73467, 77052



# లక్ష్మీ జనరల్ స్టోర్సు

బిసెంటు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ - 2

నాణ్యము, మన్నిక గ్యారంటీ రంగులు కల అన్నిరకముల వస్త్రములను
సరసమైన ధరలకు సప్లయి చేయుటయందు ప్రఖ్యాతివహించిన సంస్థ.

# లక్ష్మీ డిపార్టుమెంటు స్టోర్

[ ఫోను : 75033 ]

బిసెంటు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ - 2

అత్యుత్తమమైన ఆహార పదార్థములను సేకరించి పరిశుభ్రముగా బాగుచేయించి
ప్రజానీకమునకు సప్లయిచేయుటలో మన్నన పొందినది.

# లక్ష్మీ షో రూమ్సు

ఫోను : 77055

బిసెంటు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ - 2

ఆంధ్ర దేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక ఆధునిక బిన్ని బట్టలషాపు

అన్నిరకముల బిన్నీ వస్త్రములు మిల్లువారిచేత నిర్ణయించబడిన కంట్రోలు ధరలకు
లభించును. స్కూలు పిల్లలకు స్టాపు యూనిఫారము నిమిత్తము
పెద్ద మొత్తములు సప్లయి చేయబడును.

మహాసభ జయప్రదాన్ని ఆంకాక్షిస్తూ—

# చెరకు రైతులకు

సకల సదుపాయాలను సమకూరుస్తూ

సరసమైన ధరను యిస్తున్న

# శ్రీనివాస ఆగ్రో యిండస్ట్రీస్

అక్కిరెడ్డి గూడెం — నూజివీడు తాలూకా

కృష్ణా జిల్లా

# రాష్ట్ర ధాన్యోత్పత్తిదారుల మహాసభలు

## 4 నవంబరు 76 విజయవాడ ఫిలిం ఛేంబరు హాలులో

ఆహ్వాన సంఘము :-

అధ్యక్షులు :

శ్రీ మల్లెల అనంత పద్మనాభరావు

కార్యదర్శి :

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు

సభ్యులు :

| | |
|---|---|
| శ్రీ దండమూడి దశరథరామయ్య | తెన్నేరు |
| శ్రీ సూరపనేని వెంకటేశ్వరరావు | మచిలీపట్నం |
| శ్రీ వల్లభనేని వెంకట్రామ్ | గండిగుంట |
| శ్రీ అట్లూరి కుటుంబరావు | కానూరు |
| శ్రీ కారుమంచి వెంకటేశ్వరరావు | గుంటుపల్లి |
| శ్రీ కాట్రగడ్డ శీతారామయ్య | ,, |
| శ్రీ గోగినేని సుబ్బారావు | ,, |
| శ్రీ గొట్టిముక్కల రామారావు | ,, |
| శ్రీ గోగినేని సత్యనారాయణ | ,, |
| శ్రీ చెరుకూరి ప్రకాశరావు | ,, |
| శ్రీ చెరుకూరి కొండయ్య | ,, |
| శ్రీ చెరుకూరి శివరామయ్య | ,, |
| శ్రీ చెరుకూరి సుబ్బారావు | ,, |
| శ్రీ పెదర్ల వెంకట రత్తయ్య | ,, |
| శ్రీ పెదర్ల కొండయ్య | ,, |
| శ్రీ నర్రా అచ్యుతరావు | ,, |
| శ్రీ నల్లూరి హనుమంతరావు | ,, |
| శ్రీ పాటిబండ్ల దుర్గామల్లిఖార్జునవరప్రసాదరావు | ,, |
| శ్రీ పెదర్ల వెంకట సుబ్బయ్య | ,, |
| శ్రీ ముసునూరు నాగేశ్వరరావు | ,, |
| శ్రీ చాట్రగడ్డ రామకోటయ్య | ,, |
| శ్రీ చెరుకూరి వెంకట్రాయుడు | ,, |
| శ్రీ తాడికొండ సత్యనారాయణ | తుమ్మలపాలెం |
| శ్రీ చనుమోలు పున్నయ్య | కొండపల్లి |
| శ్రీ జూలపల్లి సుబ్బారావు | ఏల్రప్రోలు |

| | |
|---|---|
| శ్రీ చెరుకూరి నారాయణరావు | గొల్లపూడి |
| శ్రీ కారంపూడి ధర్మారావు | ,, |
| శ్రీ నూతులపాటి నారాయణరావు | ,, |
| శ్రీ బొడ్డులూరి సాంబశివరావు | ,, |
| శ్రీ చిగురుపాటి కృష్ణారావు | ,, |
| శ్రీ వడ్లమూడి రామకోటయ్య | ,, |
| శ్రీ వడ్లమూడి భీమయ్య | ,, |
| శ్రీ దేవినేని రామారావు | ,, |
| శ్రీ రావూరి కృష్ణారావు | ,, |
| శ్రీ సజ్జా కోటి సూర్యప్రకాశరావు చౌదరి, | విజయవాడ |
| శ్రీ వడ్డే వెంకటేశ్వరరావు | ,, |
| శ్రీ కడియాల వెంకటేశ్వరరావు | ,, |
| శ్రీ వల్లూరుపల్లి రాజారామమోహనరావు | ,, |
| శ్రీ యలమంచిలి పూర్ణచంద్రరావు | ,, |
| శ్రీ కాజ వెంకటేశ్వరరావు | ,, |
| శ్రీ ఊడ్పుగంటి బాల వీరరాఘవయ్య | ,, |
| శ్రీ కట్నేని శ్రీకృష్ణమూర్తి | ,, |
| శ్రీ కిలారు గోపాలరావు | ,, |
| డా॥ ఉప్పలపాటి వెంకటరత్నం | ,, |
| డా॥ ఉప్పలపాటి శ్రీహరిరావు | ,, |
| శ్రీ సూరెడ్డి దేవేంద్రరావు | ,, |
| శ్రీ ముత్తవరపు వెంకటేశ్వరరావు | ,, |
| శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు | ,, |
| శ్రీ ధనేకుల రవీంద్రనాద్ ఠాగూర్ | ,, |
| శ్రీ చలసాని పిచ్చేశ్వరరావు | ,, |
| శ్రీ వెల్లంకి నాగభూషణరావు | ,, |
| శ్రీ వీరమాచనేని బుచ్చియ్య చౌదరి | ,, |
| శ్రీ పుట్టగుంట వెంకటబాపయ్య | ,, |
| శ్రీ బొమ్మారెడ్డి సీతారెడ్డి | ,, |
| శ్రీ చలసాని కృష్ణారావు | ,, |
| శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ | ,, |
| శ్రీ మలినేని నారాయణప్రసాద్ | ,, |
| శ్రీ చనుమోలు వెంకయ్య | ,, |
| శ్రీ వీరమాచనేని సుబ్బారావు | ,, |
| శ్రీ చళ్ళగుళ్ళ నారాయణరావు | ,, |
| శ్రీ మన్నే జయప్రకాష్ | ,, |
| శ్రీ కాట్రగడ్డ రఘురామయ్య | పటమట |
| శ్రీ రామినేని నాగేంద్రబాబు | ,, |
| శ్రీ యలమంచిలి పున్నయ్య | గుణదల |

| | |
|---|---|
| శ్రీ కోనేరు బాలగోపాల్ | గుణదల |
| శ్రీ యలమంచిలి కృష్ణమూర్తి | ఎనికేపాడు |
| శ్రీ కిలారు విద్యాసాగరవర్మ | తాడిగడప |
| శ్రీ గడ్డం వెంకటేశ్వరరావు | యనమలకుదురు |
| శ్రీమతి ధనేకుల విమలమ్మ | ,, |
| శ్రీ తోటకూర గోపాలకృష్ణ | పోరంకి |
| శ్రీ ఐనపూడి సత్యనారాయణ | ,, |
| శ్రీ కర్లపూడి వెంకటేశ్వరరావు | ,, |
| శ్రీ తాతినేని కొండయ్య | ,, |
| శ్రీ వల్లూరు కేశవరావు | పటమటలంక |
| శ్రీ కామినేని నాగభూషణం | ,, |
| శ్రీ నల్లూరు విశ్వనాథం | పటమట |


శుభాకాంక్షలతో—

అన్నిరకముల టైర్లు మరియు ట్యూబులకు

జగదీష్ టైర్స్

ప్రకాశం రోడ్డు, విజయవాడ - 2

# రైతు  సమాఖ్య

[ రిజిష్టర్డు నెం. 94/74 ]

## రైతు సమాఖ్య ఆవశ్యకత :

ఆంధ్రప్రదేశ్ రైతుసమాఖ్య ది 30—5—74 న పశ్చిమ గోదావారి జిల్లా ఏలూరులో స్థాపించబడినది. రైతులను సంఘటితపరచి వారి కష్టనిష్టూరములను నివారించేందుకుగాను నిర్దిష్టమయిన ఆశయములతో రాజకీయముల కతీతముగా యీ సంస్థ పనిచేస్తున్నది. మా రైతుసమాఖ్య ఆశయములను అర్థము చేసికొని సహకరించి పనిచేయువారిని, వారు ఏపార్టీకి చెందినా, చెందకపోయినా మా సమాఖ్యలో సభ్యులుగా తీసికొనుచున్నాము. సభ్యుల వ్యక్తిగత రాజకీయములకు సమాఖ్య ఏవిధముగానూ భాధ్యత వహించదు

భారతదేశంలో నూటికి 75% జనాభా నివసించుతూవున్న షుమారు 5 లక్షల పల్లెసీమలలో నూటికి 55% గా రైతాంగము వుంది. గత అనేక సంవత్సరాలుగా తమ మౌలికవృత్తి, మనుగడకు ఆధారము అయిన తమ వ్యవహాయము, తత్సంబంధమైన సమస్యలమీద సరియగు అవగాహన, శ్రద్ధ, పట్టుదల కొరవై గ్రామ వర్గ విభేధములు, రాజకీయపార్టీల సంకుచిత ధోరణులకు బందీలై ఐక్యతతో సమయస్ఫూర్తిగా వ్యవహరించలేకపోవడం వలననే నేటి అయోమయ పరిస్థితి దాపురించినదనేది నిర్వివాదము. పంచాయితీ ఎన్నికలు వచ్చినప్పుడు వర్గాల బలాబలాలు పరీక్షించుకోవచ్చు. అసెంబ్లీ లేక పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీల ప్రజాభిమానాన్ని తేల్చుకోవచ్చు. కాని భూమి, నీరు, పన్నులు, సెస్సులు, తెగుళ్ళు మున్నగు అంశాలు రైతాంగము నూటికి నూరు మందికి సంబంధించినవే. ఈ అంశాలమీద వచ్చే సమస్యల ఫలితాలు పరిణామాలు అందరికి వర్తించుతాయి. కావున వీటిపై సమిష్టిగా వ్యవహరించుకోలేకపోతే రైతాంగ వ్యవస్థకే మనుగడ వుండదనీ సమాఖ్య దృఢంగా విశ్వశించుతూంది. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలనే ఆశయంతో యీక్రింది నియమ నిబంధనలు రూపొందించుకొని రైతుసమాఖ్య పనిచేస్తూంది.

రాష్ట్ర రైతుసమాఖ్యకు ప్రథమ కార్యవర్గముగా యీ క్రిందివారు ఎన్నుకోబడ్డారు :

అధ్యక్షులు : డా॥ వడ్లపట్ల వెంకట గోపాలకృష్ణ, M. Sc., Ph. D.

ఉపాధ్యక్షులు : శ్రీ కానరనేని గోపాలకృష్ణయ్య, B. A., LL. B.

డా॥ నండూరి వెంకటేశ్వరరావు, L. I. M.

శ్రీ బి. అచ్యుతరాజు

ప్రధాన కార్యదర్శి & కోశాధికారి | శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, B, Sc.. B. E.

ఆర్గనైజింగ్ సెక్రటరీ : డా॥ మాగంటి సీతారామస్వామి, D. H. M.

సహాయ కార్యదర్శి : శ్రీ నిమ్మగడ్డ సత్యనారాయణ, (Retired Executive Engineer)

కార్యవర్గ సభ్యులు :

శ్రీ గారపాటి కృష్ణమూర్తి
శ్రీ కొమ్మన రత్నాకరరావు
శ్రీ సూరపనేని వెంకటేశ్వరరావు
శ్రీ సోంపల్లి శివరామకృష్ణయ్య
శ్రీ మాగంటి భూపతిరావు
శ్రీ కర్పూరపు కోటయ్య
శ్రీ కొల్లిపర లక్ష్మినారాయణ
శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావు
శ్రీ బులుసు వెంకట కృష్ణారావు
శ్రీ కోనేరు రాజేంద్రప్రసాద్
శ్రీ తుమ్మల చౌదరి
శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు
శ్రీ దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి
శ్రీ నాగినేని వెంకయ్య
శ్రీ దావులూరి సోమశేఖరరావు
శ్రీ వై. ఈశ్వరప్రసాద్
శ్రీ కె. శంకరరెడ్డి, బి. ఎ., బి. ఎల్.
శ్రీ పి. కృష్ణం గంగరాజు
శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు

# రైతుసమాఖ్య నియమనిబంధనలు

## 1. ఆశయములు :

(ఎ) రైతులు స్వేచ్ఛగా, వారి యిష్టానుసారము తమ వృత్తిని కొనసాగించు కొనే అనువంశిక హక్కును కాపాడుటయే రైతు సమాఖ్యయొక్క ప్రాధమిక లక్ష్యము.

(బి) జాతి కార్యకలాపములలో స్వేచ్ఛతో కూడిన సమాన పౌరులుగా పాల్గొనుటకును, దేశ ఆర్థిక, రాజకీయ పురోభివృద్ధికి తగు విధముగా తోడ్పడు టకు వీలుగా రైతులకు యితర పౌరులతోపాటు సమానహోదా, అవకాశములు కల్పించుట.

(సి) రైతాంగ సమాజములోని రైతుల, రైతుకూలీల మరియు ఇతర రైతు అనుబంధవృత్తులవారి మధ్య పరస్పర సహకారము, సదవగాహన, పెంపొం దించుచూ వారి ప్రయోజనములను పరిరక్షించుట, ప్రోత్సహించుట.

(డి) ఉత్పత్తి వ్యయమును ఆధారము చేసికొని వ్యవసాయ ఉత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధరలను రాబట్టుట.

(ఇ) వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్య విషయములో వ్యక్తి రంగము లేక సహకార సంస్థలు, లేక ప్రభుత్వ సంస్థలుకాని గుత్తాధిపత్యమును సంపాదించు టకు చేయు ప్రయత్నమును ప్రతిఘటించుట.

(యఫ్) సాధారణ ఆదాయపు పన్ను పరిమితికి లోబడిన ఆదాయము వచ్చు రైతులమీద ప్రత్యక్షపు పన్నులను వేయుటను ప్రతిఘటించుట.

(జి) దేశములో పౌరులందరుకు సమానముగా వర్తించునట్లు జాతీయ స్థాయిలో సమగ్రమైన ఆదాయములు మరియు ఆస్తుల విధానము ఒప్పందము కుదిర్చేందుకు కృషిచేయుట, అట్టి విధానము రూపొందువరకు విచక్షణా పూర్వక పరిమితి చట్టములను వ్యతిరేకించుట.

(హెచ్) వ్యవసాయమునందు ఉత్సాహముకల వ్యక్తులందరికి, సమాజము లోని సభ్యులందరికి, వ్యవసాయ సంబంధమైన ఆలోచనలు, సమాచారము పరస్పరము అందించుకొనుటకు, చర్చించుకొనుటకు తగు అవకాశములు కల్పించుట, ఆర్థిక, గణాంక, సమాచారములను సేకరించి పరివ్యాప్తి చేయుట.

(ఐ) వ్యవసాయము, వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధిచేసి, జాగ్రత్త చేయుట విషయములో శాస్త్రీయ విజ్ఞానమును పెంపొందించుట.

(జె) వ్యవసాయ పరిశోధనా సంస్థలతో పరిచయములు కొనసాగించుతూ సన్నిహిత సంబంధములు పెంచుకొనుట.

(కె) వ్యవసాయ ఉత్పత్తులు లేదా దిగుమతులను అమ్ముటకు లేదా కొనుటకు అవసరమగు సంస్థలను, ఏజెన్సీలను నెలకొల్పుట లేదా నిర్వహించుట

(యల్) గ్రామీణ ప్రాంతములలో కుటీర, చిన్న తరహ పరిశ్రమలు, వ్యవసాయ ఉత్పత్తుల మీద ఆధారపడు పరిశ్రమలను నెలకొల్పుటకు ప్రోత్స హించుట.

(యమ్) రైతులకు సంబంధించిన సమస్త విషయములు అనగా కూలిరేట్లు ధరలు, కూలీల నియామకమునకు సంబంధించిన షరతులు, భూమికౌలు' స్వాధీనమునకు నష్టపరిహారము, భూసేకరణ, భూమిని అభివృద్ధి పరచుట: లెవీలు, పన్నులు, సెస్సులు, మున్నగు వాటిమీద చర్చించి సలహాయిచ్చుట.

(యన్) రైతుల ప్రయోజనముల కోసము పత్రికలు నడుపుట, ముద్రణాల యము కలిగియుండుట, ప్రచురణాలయం కలిగియుండుట, నిర్వహించుట, విద్యాలయాలు, గ్రంధాలయాలు, పరిశోధనాలయాలు, మొదలగునవి స్థాపన, నిర్వహణ.

(ఓ) పంటల భీమా పథకమునకై కృషిచేయుట.

(పి' పల్లెప్రాంతముల ప్రజలను పటణ ప్రజల దోపిడీ నుంచి అరికట్టుట పరిరక్షించుట. గ్రామీణ రైతు నాయకత్వము పెంపొందించుట.

(క్యు) ప్రభుత్వ అధికారుల లంచగొండితనమును అరికట్టుట మరియు నిర్మూలించుట. వ్యాపారస్తుల అధిక లాభమును, చీకటి బజారును నిర్మూ లించుట.

(ఆర్) వ్యవసాయ, వైజ్ఞానిక ప్రదర్శనములు, సదస్సులు నడుపుట, నిర్వహించుట.

(యస్) రైతాంగమునకు ప్రయోజనకరమగు శాసనములను ప్రతిపాదించు టకు సలహాలు ఇచ్చుట.

(టి) సమాఖ్య ప్రయోజనములను విస్తృత పరచుటకు అవసరమగు అస్తులను, నిధులను సమకూర్చి, నిర్వహించుట.

(యు) ప్రత్యేక ప్రయోజనముల నిమిత్తము రాష్ట్రకార్యనిర్వాహక వర్గము నిర్ణయించు ప్రత్యేక నిధులను సమాకూర్చి నిర్వహించుట.

(వి) ప్రభుత్వము రైతుల మధ్య అవసరమగు సమయములలో అను సంధానము చేయుట.

(డబ్ల్యు) పైన ఉదహరించిన ఆశయములను సాధించుటకు న్యాయ సమ్మతమైన ఏ చర్యలనైననూ చేపట్టుట.

## 2. నిర్వచనములు :

[ఏ] "రైతు" అనగా ఆసాములు, కౌలుదార్లు, వ్యవసాయ కూలీలతో సహ వ్యవసాయ వృత్తిలో వున్న వ్యక్తిగాని, కుటుంబముకాని, కంపెనీ కాని, సొసైటీ కాని, అందరూ రైతులుగానే భావించబడుదురు.

[బి] "సేద్యము" అనగా వ్యవసాయము, తోటలు, పూలతోటలు, పెంపకము, పట్టుఉత్పత్తి, వృక్షపోషణ, మత్స్యపోషణ, విత్తనములు తయారుచేయుట, ప్రాథమిక ఆహార శుద్ధి మున్నగునవి.

[సి] "సమాఖ్య" అనగా అన్నిశాఖలు, అనుబంధ సంస్థలు వున్న సంఘము.

# రైతు సమాఖ్య కృషి - ఒక సమీక్ష

## 1. ధాన్యం లెవీ - ప్రొక్యూరు మెంటు :

పశ్చిమ గోదావరి జిల్లాలో లెవీ యిచ్చివేసివున్న రైతుల నుండి 1974 సెప్టెంబరు, అక్టోబరులలో నిర్బంధ ప్రొక్యూరుమెంటు విధానాన్ని అధికారులు చేపట్టినప్పుడు డా॥ మాగంటి సీతారామస్వామి, శ్రీ వంకినేని విష్ణువర్ధనరావులు నిరాహార దీక్షలు చేపట్టగా డా॥ వి. వి. గోపాలకృష్ణ, శ్రీయుతులు మాగంటి భూపతిరావు, కొమ్మన రత్నాకరంరావు, పాలడుగు లక్ష్మీనారాయణ, గారపాటి కృష్ణమూర్తి, జి బుద్ధప్రసాద్, మాగంటి మల్లిఖార్జునరావు, వడ్లపట్ల సాంబశివ రావు, కొమ్మన నారాయణమూర్తి, వెలమాటి వెంకట నారాయణ, గుత్తా భుజంగ రావుల నాయకత్వాన వందలాది రైతులు కలెక్టరుగారి వద్దకు ప్రదర్శన జరిపి-మన రైతు సమాఖ్య దానిని నిరోధించినది.

1974 డిసెంబరు, 75 జనవరి నెలలలో కుప్ప నూర్పిళ్లు పూర్తవ్వకముందే లెవీ యిచ్చినా, అధికారులు ప్రొక్యూరుమెంటు చేయబోతున్నారనే పుకారులు ప్రబలంగా వున్న సమయములో మిల్లర్లు కొందరు. ఫ్రీ మార్కెటులో రైతులు అమ్ముకునే ధాన్యమునకు తక్కువ రేటు యిస్తున్న సందర్భములో రైతుసమాఖ్య గుడివాడ, తెనాలి, ఏలూరు పలుచోట్ల సభలు జరిపి ప్రజాభిప్రాయాన్ని సమీకరించి, జిల్లా కలెక్టర్లకు విజ్ఞప్తులు సమర్పించి ఎక్కువధరకు ధాన్యం కొనబడేట్లు కృషి చేసింది.

1975 దాళ్వా సాగుక్రింద రైతులు పండించిన ధాన్యమును మిల్లర్లు కొనని సందర్భములో రైతు సమాఖ్య సివిల్ సప్లయి కమీషనరుగార్కి విజ్ఞప్తి చేసి ఫుడ్ కార్పొరేషను అధాన్యాన్ని కొనుగోలు చేయునట్లు చేసినది. మిల్లర్లు కొన నప్పుడు రైతులు పురికట్టుకుంటే లెవీ యివ్వలేదని 'మీసా' క్రింద వారిని అరెస్టు చేయాలని అధికారులు ప్రయత్నించినప్పుడు జిల్లా కలెక్టరుగారితో కృష్ణా జిల్లా రైతు సమాఖ్య కార్యదర్శి శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావు మాట్లాడి రైతుల

నిర్దోషిత్వమును నిరూపించి సదరు ప్రయత్నం నుండి అధికారులు విరమించేట్లు చేసారు.

శీతోష్ణస్థితి మార్పువల్ల ప్రకృతి విపర్యములవల్ల ధాన్యం రంగు కొంచెము మారి ఎఫ్. సి ఐ. అధాన్యమును కొన నిరాకరించినప్పుడు రైతు సమాఖ్య హైద్రాబాదులోని సివిల్ సప్లయి కమీషను వారికి ఆ విషయమును తెలిపి ఆ ధాన్యంను ఎఫ్. సి ఐ కొనుగోలు చేయులాగున చేసినది.

కొంత మంది మిల్లరు రైతుల లెవీ ధాన్యమునకు సకాలములో డబ్బు చెల్లించని విషయాన్ని కృష్ణా జిల్లా రైతు సమాఖ్య జిల్లా కలెక్టరు గారి దృష్టికి ది-23-6-75 న తీసికొని వెళ్ళగా అటువంటి కేసులను సత్వరమే విచారించి రైతాంగమునకు వెళ్ళవలసిన పైకాన్ని వెంటనే మిల్లరు యిచ్చేట్లు చూడమని అసిస్టెంట్ గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసరుగారికి కలెక్టరు గారు ఉత్తర్వులు జారీ చేసారు.

దాళ్వా లెవీ ధాన్యాన్ని మిల్లరు కొన్ని సందర్భములలో తీసికొనుటకు నిరాకరించగా కృష్ణా జిల్లా రైతు సమాఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టరుగారికి ది 29—7—75 న తెలియపర్చగా ఫుడ్ కార్పొరేషను అధాన్యాన్ని కొనుగోలు చేసేటట్లుగా ది 22-8-75 న కలెక్టరుగారు ఆర్డరు వేసారు.

## ధాన్యమునకు గిట్టు బాటైన ధర :

1974—75 సీజనులో పెరిగిన వ్యవసాయ కూలిరేట్లు, రెట్టింపు అయిన ఎరువుల ధరలు, ప్రభుత్వము వారు రెట్టింపు చేసిన శిస్తులు, సెస్సులు, విద్యుచ్ఛక్తి రేట్లు వలన ధాన్యము పండించుటకు ఎకరాకు షుమారు రూ 300/- లు అదనంగా ఖర్చయినది వీటిని పరిగణలోకి తీసికోకుండా ప్రభుత్వము వారు ప్రొక్యూరు మెంటుధరను నిర్ణయించడం వలన రైతాంగం యావత్తూ తీవ్రమైన ఆందోళన చెందారు అందువలన కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ల కార్యాలయాలవద్ద 74 నవంబరు. 11 తేదీన రైతు సమాఖ్య ధార్నాలు జరిపి, ఆయా కలెక్టర్లకు

i) ఉత్పత్తి వ్యయానికి అధారముగా ధాన్యం ధర సవరించాలని
ii) 5 ఎకరములలోపు రైతులను లెవీ నుండి మినహాయించాలనీ
iii) గ్రామాలలోని వ్యవసాయ కూలీలు, యితర పేదవర్గాల ప్రజల అవుసరాలకు కావలసిన దానిని ఆ గ్రామములోనే వుంచి మిగిలిన లెవీ ధాన్యమును మాత్రమే బయటకు తీసుకువెళ్ళాలని.
iv) నిత్య జీవితావసర వస్తువుల పంపిణీలో పల్లెలు, పట్టణాల మధ్య వ్యత్యాసము చూపరాదని
v) పెంచిన లెవీని తగ్గించాలని.
vi) వర్షాభావమువలన దెబ్బతిన్న మెట్ట ప్రాంతాలకు వెంటనే సత్వర సహాయమును అందించాలనే

డిమాండ్లతో వినతి పత్రాలు సమర్పించబడ్డాయి.

కేంద్ర ఆహారమంత్రి గౌ॥ జగజ్జీవనరామ్‌గారు హైద్రాబాదు వచ్చిన సందర్భముగా 25-9-75 న రైతు సమాఖ్య ప్రతినిధులు వారిని కలసి ధాన్యం ఉత్పత్తి ఖర్చుల వివరాన్ని, ధాన్యమునకు గిట్టుబాటు రేటు బస్తాకు రూ 75/-లు యివ్వవలసిన ఆవశ్యకతను వివరిస్తూ వినతి పత్రాన్ని యిచ్చారు.

ప్లానింగు కమిషను మెంబరు శ్రీ బి. శివరామన్‌గారు ఎర్లీ దాళ్వా గురించి గుడివాడ తాలూకా ముదినేపల్లి వచ్చినప్పుడు ది 25-12-75 న కృష్ణా జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షులు డా॥ నండూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ సూరపనేని వెంకటేశ్వర రావు ప్రభృతులు వారిని కలసి ధాన్యం ఉత్పత్తి ఖర్చుల వివరాన్ని యిచ్చి, సార్వాలోకన్నా దాళ్వాలో మరింత ఎక్కువగా పెట్టుబడి పెట్టవలసి వుంటుం దని, గిట్టు బాటైన ధర నిర్ణయించనిదే రైతాంగము ఉత్సాహముగా ముందుకు రారని, చిన్ని రైతాంగమును లెవీనుండి మినహాయించాలనీ మెమొరాండం సమర్పించారు.

కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండేగారు హైద్రాబాదు వచ్చినప్పుడు ది 6-9-76 న రైతు సమాఖ్య ప్రతినిధివర్గం వారిని కలసి అనేక వ్యయ ప్రయాసలకు ప్రకృతి వైపరీత్యములకు గురౌతూ రైతు పండిస్తున్న ధాన్యమునకు గిట్టు బాటు ధరను నిర్ణయించక పోవడం వలన రైతాంగము ముఖ్యంగా పంట చేతికి రాగానే అమ్మవలసి వుండే అసంఖ్యాక సన్నకారు రైతాంగం పూర్తిగా దెబ్బతింటున్నారని కావున ఉత్పత్తి ఖర్చును ఆధారముగా సహేతుకంగా లెవీ ధాన్యం ధరను నిర్ణయించాలని విజ్ఞాపన పత్రం యిచ్చారు.

రైతాంగము యొక్క యీదయనీయ పరిస్థితిని, యితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వము వారి దృష్టికి తెచ్చేదానికిగాను ది 19-10-75 న గుడివాడలో రైతు సమాఖ్య అధ్వర్యమున రాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభను నిర్వహిం చాము. రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు గౌ॥ జె॥ చొక్కారావుగారు, రాష్ట్ర రహదారులు మరియు భవనముల మంత్రి గౌ॥ చనుమోలు వెంకట్రావుగారు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారు, పాల్గొన్నారు. జిల్లాలోని అనేకమంది శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, పంచాయితీ సమితి అధ్యక్షులు, వివిధ జిల్లాలనుండి రైతు నాయకులు పాల్గొ న్నారు వేలాది మంది రైతు సోదరులు పాల్గొన్న యీ మహాసభలో రైతాంగమును కలవరపరూస్తున్న అనేక సమస్యలను కూలంకషముగా చర్చించి తీర్మానములు చేసినాము. అయితే దురదృష్టవశాత్తూ ప్రభుత్వము వారు కాని, అధికారులు కాని యీ సమస్యలను పరిష్కరించే దానికి అవుసరమయిన చర్యలు తీసికోలేదని విచారంతో చెప్పుకోవలసి వస్తూంది. ఈ మహాసభ జయప్రదముగా నిర్వహించు టలో ఆర్థికముగా తోడ్పాటు నిచ్చిన కవుతరం, గుడ్లవల్లేరు, పెదపారుపూడి, యలమర్రు, జమిగోల్వేపల్లి, వెంట్రప్రగడ, నందివాడ, గ్రామాల రైతు సోదరు లకు రైతు సమాఖ్య కృతజ్ఞతలు ఈ కార్యక్రమానికి ఎంతో సహకారమిచ్చిన శ్రీ అడుసుమిల్లి వీరభద్రరావు, శ్రీ అట్లూరి తాతబ్బాయి, శ్రీ పునుకొల్లు గంగాధర రావు, శ్రీ కానూరి నాగేశ్వరరావు, శ్రీ కానూరి వెంకటపతి, శ్రీ వేములపల్లి

కోదండరామయ్య, శ్రీ సుంకర పాపారావు, గొర్వేపల్లి మునసబుగార్లకు రైతు సమాఖ్య కృతజ్ఞతలు.

1975 డిసెంబరులో ప్రకటిత లెవీ దరకన్నాతక్కువ ధరకే మిల్లర్లు కొందరు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూవున్న విషయాన్ని వ్యవసాయశాఖామాత్యులు గా॥ చొక్కారావుగారి దృష్టికి రైతు సమాఖ్య తీసికొని వెళ్ళింది. దానిపై వారు మద్దతు ధరకంటే తక్కువకు ధాన్యాన్ని కొనే మిల్లర్లపై కఠిన చర్యలు తీసికొందుమని పత్రికాముఖముగా హెచ్చరించారు.

## భూమిశిస్తు రెట్టింపు-డ్రెయినేజి సెస్సు పొడగింపు :

1967 లో భూమిశిస్తు రెట్టింపు చేయబడింది. 1975 లో మరలా రెట్టింపు చేస్తూ ఆర్డినెన్సు వెలువడింది. వెంటనే రైతు సమాఖ్య శ్రీ దండమూడి దశరథ రామయ్య మరి 180 మంది రైతులతో భూమిశిస్తును తిరిగి రెట్టింపు చేయుట సహేతుకముకాదని, అన్యాయమని, విధించరాదని హైకోర్టులో నెం. 204/75 రిట్టు వేయించింది.

అట్లే తొలుతయిచ్చిన హామికి భిన్నముగా ఆరు సంవత్సరములపాటు డ్రెయినేజి సెస్సును రైతాంగము నుండి వసూలు చేసి, తాముఖర్చు పెట్టామన్న మొత్తమును ఖర్చుపెట్టకుండానే తిరిగి మరో అయిదేండ్లపాటు మురుగు సెస్సును పొడగించారు. యీ మురుగు కాల్వల త్రవ్వకాలలో జరిగిన అక్రమాలు, అవినీతి పనులు చెప్పనలవికాదు. బ్రహ్మాండమయిన గెస్టు హౌసులు వంతెనలకు కూడా యీ సెస్సు నుండి వాడారు. దీనిపైకూడా ఆంధ్రప్రదేశ హైకోర్టులో రైతు సమాఖ్య నెం. 239/75 రిట్ వేయించినది.

అంతేకాక యీరెండు బిల్లులు శాసనసభ పరిశీలనకు వచ్చిన సమయములో 75 ఫిబ్రవరి 3,4,5, తేదీలలో రాష్ట్ర రైతు సమాఖ్య కార్యదర్శి శ్రీ వడ్డే శోభ నాద్రీశ్వరరావు, ఆర్గనైజింగు కార్యదర్శి డా. మాగంటి సీతారామస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ బి. అచ్యుత రాజు, సహాయ కార్యదర్శి శ్రీ యన్ సత్యనారాయణ కృష్ణా జిల్లా సమాఖ్య అధ్యక్షులు డా॥ నండూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావు శ్రీ గొల్లపూడి వెంకటేశ్వరరావు శ్రీ కొల్లిపర సాంబశివరావు శ్రీ యలమంచిలి పర్వతయ్య ప్రభృతులతోకూడిన ప్రతినిధి వర్గం హైద్రాబాదులో ప్రభుత్వమువారిని, శాసనసభ, శాసన మండలి సభ్యుల నందరిని కలుసుకొని రైతాంగము వెన్ను విరిచే యీ శాసనములను ఉపసంహరించవలసినదిగా మెమొరాండంలు సమర్పించింది.

## సాగుకు నీరు :

1975 జూన్ నెలలో దిగువ ప్రాంతములలో మాత్రమే నాట్లు వేయాలని అధికారులు ప్రకటించారు అప్పటికే ఎగువ ప్రాంతములలో నారుమళ్ళు వేతకు సిద్ధముగా పెరిగిపోయివున్నాయి. ఆనారు పనికిరాకుండా పోయే ప్రమాదం కన్పించుతూంది. అందుపై ది 24-6-75 న రైతు సమాఖ్య ప్రతినిధి వర్గం కృష్ణా

కలెక్టరుగారిని, S. E. గారిని E. E. గారిని కలసి నూతన యిరిగేషను విధానము గూర్చి నారుమళ్ళు పోయకముందే అధికారులు ప్రకటించక పోవడం వలన రైతాంగమునకు ఆ విషయం తెలియక, మామూలుగా నార్లు పోసేసుకున్నారని, ఆనారు పాడైపోతుందని తిరిగి నార్లు పోసుకొని అది పెరిగి వచ్చే సమయానికి రైతాంగం చెప్పనలవికాని యిబ్బందులకు, ఖర్చులకు గురికావలసినవస్తుందని కావున దిగువకు పంపగలిగినంతవరకు నీరు సప్లయి చేస్తూనే ఎగువప్రాంతముల వారుకూడా నాట్లు వేసుకునే దానికి పర్మిషను యివ్వాలని మెమొరాండం సమర్పించింది,

తిరిగి యీ సంవత్సరము కూడా ది 9-5-76 న క్రిందటి సంవత్సరము పాలసీ అనగా దిగువ నుంచి సాగు అనే విధానాన్ని పకడ్బందీగా అమలు పర్చనున్నట్లు అధికారులు పత్రికాముఖంగా తెలియపర్చారు. అప్పటికి నారు మళ్ళుపోసి పదిరోజులై పోయాయి. వెంటనే జిల్లా రైతు సమాఖ్య కార్యవర్గ సమావేశము పిలిచి, విషయాన్ని కూలంకషముగా చర్చించి ది 19.5-76 న కృష్ణాకలెక్టరుగారిని, సూపరింటెండెంటు యింజనీరుగారిని కలసి మెమొరాండం యిచ్చారు. అ మెమొరాండంలో దిగువ ప్రాంతములలో ముందుగా నాట్లు పడటం తమకు హర్షదాయకమని, అయితే అధికారులు అంచనా వేసిన 2 లక్షలపైన ఎకరాలలో జూన్ నెలలో నాట్లు పడుటకు అవసరమైన నారు పెంచేదానికిగాని, నీరు సప్లయి అయ్యేదానికి అవకాశాలు లేవుకావున ఆ లక్ష్యమును సాధించడం అసంభవమని, వాస్తవిక దృష్టితో విషయాన్ని పరిశీలించి దిగువన నారు పెంచగల్గిన మేరకు దిగువకు నిరు సప్లయి చేస్తూనే ఎగువ ప్రాంతములవారికి కూడా నాట్లకు అవకాశం యిస్తే నీరు వృధాగా పోదని; వేలాది రైతాంగమునకు ఎంతో మేలు చేసినవారౌతారని పేర్కొన్నారు:

అయితే దురదృష్టవశాత్తూ తమ పథకం ప్రకారమే అధికారులు నడవడం వలన జులై మొదటి వారం వరకు ఎగువప్రాంతాలలో కాల్వనీటితో సాగు సాధ్యపడలేదు. జూలై నెలలో రెండు లక్షల నలభైవేల ఎకరాలలో దిగువన నాట్లు పడతాయని అధికారులు అంచనా వేస్తే వాస్తవంగా నాట్లు పడింది 12 వేల యకరాలలో మాత్రమే. అంటే ఎంతో నీరు వృధాగా సముద్రంపాలైంది !

## యిండ్ల స్థలాలపై మూడు పన్నులు !

గ్రామాలలో మాగాణి భూములలో అనేకమంది యిండ్లు. పశువుల శాలలు కట్టుకొనియున్నారు అట్టి స్థలములపై రైతులవద్దనుండి ప్రభుత్వము పంచాయితీపన్ను భూమిశిస్తు, డ్రైయినేజి సెస్సు వసూలు చేస్తూంది. ఒకే భూమిపై మూడు రకములైన పన్నులు విధించుట అన్యాయము. అశాస్త్రీయము అని రైతుసమాఖ్య రెవెన్యూ శాఖామంత్రి గౌ॥ పి. నరసారెడ్డగారికి విజ్ఞప్తులు చేయగా ఆకోరికలోని న్యాయమును వారు గ్రహించి 1968 నుండి భూమిశిస్తు, డ్రైయినేజి సెస్సుల వసూళ్ళను నిలుపుచూ, కట్టినవారికి ముదరా యిప్పించమని, దానికి సంబంధించిన లెక్కలను తయారు చేయమని రెవెన్యూ డిపార్టుమెంటువారిని ఆదేశించారు.

## గ్రామీణ పేదప్రజానీకానికి చౌకధరలకు సరిపడ నిత్యావసర వస్తువులు:

పట్టణ ప్రజలకు - పల్లె ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీలో ఎంతో వివక్షత కొనసాగుతూంది. గ్రామీణ ప్రజలను రెండవ శ్రేణి పౌరులుగా చూడ వద్దని, ఆ వివక్షతను తొలగించమని రైతుసమాఖ్య అధికారులకు, ప్రభుత్వము వారికి విజ్ఞప్తులు పంపియున్నది. అంతేకాక రైతునుండి రు. 120/- లు లెవీగా ఫుడ్ కార్పొరేషనుకు పోతూవున్న బియ్యాన్ని తిరిగి వ్యవసాయ కూలీలకు చౌక డిపోల (పేరుకు చౌకడిపోలు) నుండి బస్తా రు. 165/- లకు అమ్మడం చాలా అన్యాయమని హేండ్లింగు చార్జీలక్రింద బస్తాకు రు. 45/- లు మార్జిను వేసుకో వడం కంటే ఘోరము యేమీ వుండదని, గ్రామాలలోని వ్యవసాయ కూలీలు, యితర పేదప్రజలకు ముఖ్యంగా అగష్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలలలో కావలసిన ధాన్యాన్ని ఆ గ్రామంనుండి వెళ్ళవలసిన లెవీ ధాన్యము నుండి మినహాయించి అక్కడే వుంచి మిగిలిన భాగమును ఎక్కడికైనా తీసికొని వెళ్ళమని ప్రభుత్వమువారిని కోరాము. అట్లా గ్రామంలో వుంచిన లెవీధాన్యాన్ని పై నెలలలో బియ్యము పట్టించి పంచాయితీ లేక సొసైటీలద్వారా కిలో రు. 1-25 లకే అమ్మితే పేదప్రజలకు ఎంతో మేలు కాగలదని విన్నవించు కొన్నాము. అయితే ప్రభుత్వమువారు అందుకు యింతవరకు సుముఖత చూప లేకపోవడం విచారకరం.

## దోమకాటు తెగులు :

నిరుటి సార్వాలో దోమకాటువలన దెబ్బతిన్న భూములకు శిస్తు రెమిషను లెవీనుండి మినహాయింపుయివ్వాలని, కోరే వేలాది విజ్ఞప్తి పత్రాలను రైతాంగము నకు రైతు సమాఖ్య అందించింది. పంజాబు ప్రభుత్వం (Hail storm) తుఫాను వల్ల గోధుమపంట దెబ్బతినగా శిస్తులు సెస్సులు మినహాయింపుయిచ్చుటయేకాక రైతులకు ఎకరాకు రూ. 750/- ల నుండి రూ 250/- ల వరకు నష్ట పరిహారము కూడా యిచ్చింది. కాని మనరాష్ట్ర ప్రభుత్వం మాత్రం నష్ట పరిహారం యివ్వక పోగా శిస్తు రెమిషను యివ్వలేదు, లెవీ కూడా చాలామందికి మినహాయింపు యివ్వలేదు.

## కృష్ణాజిల్లా రైతు సమాఖ్య కార్యాలయము :

గుడివాడ ప్రభుత్వ వైద్యశాల సమీపములో వున్న మూర్తీ బిల్డింగ్సులో కృష్ణాజిల్లా రైతు సమాఖ్య కార్యాలయము ఒక సంవత్సరము తొమ్మిది మాసా లుగా నిర్వహించబడుతూ కృష్ణాజిల్లా రైతుసమాఖ్య కార్యదర్శి శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావువారి ఆరాలోకి వచ్చిన వివిధ రైతాంగ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టిలోనికి తీసుకొనివెళ్లి ఆయా సమస్యలు పరిష్కారమై రైతాం గమునకు మేలు చేకూరునట్లు విశేషమైన కృషి సల్పుతూ వున్నందుకు వారిని రాష్ట్ర రైతు సమాఖ్య అభినందిస్తూంది.

## రైతుమిత్ర పత్రిక :

మన రైతుసమాఖ్య ఆర్గనైజేషనును బలపర్చుకునేదానికి, గ్రామీణప్రజల కష్టనిష్టూరాలను అధికారుల, ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు, రైతులలో సంఘటిత శక్తిని, ఐక్యతను రైతు తత్వమును పెంపొందించేందుకు పత్రిక ఎంతో అవసరం. ఈ అవసరాన్ని గుర్తించే మనరాష్ట్ర సమాఖ్య ఆర్గనైజింగు సెక్రటరీ డా॥ మాంగటి సీతారామస్వామి రైతు మిత్ర వారపత్రికను షుమారు రెండు సంవత్సరములపాటు అమితవ్యయ ప్రయాసకులోనౌతూకూడా పట్టుదలతో నడిపారు. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల వలన రైతు మిత్ర ప్రచురణ నిలిపి వేయవలసి వచ్చింది. డా॥ సీతారామస్వామిగారి అవిరళ కృషి రైతుసమాఖ్య ప్రత్యేకంగా ఎంతో ఋణపడివుంది.

---


ఫోను : 75879

# మహాలక్ష్మి ఐరన్ & హార్డువేర్ స్టోర్సు

కాళేశ్వరరావు రోడ్డు, గవర్నరుపేట

విజయవాడ - 2

★

స్టాకిస్టులు :

గుడ్‌లాస్ నీరోలాక్ మరియు రామ్‌సన్ రంగులకు, ఆధునిక కట్టడములకు మావద్ద ఆకర్షణీయమైన ఎనామిల్స్, డిస్టెంపరు, ప్లాస్టిక్ ఎమల్షన్, సిమెంటు పెయింట్స్, వార్నిషులు సరసమైన ధరలకు లభించును.

మాంసాహార ఫలహారాలకు, వంటకాలకు

ప్రఖ్యాతిగాంచిన ఏకైక భోజన హొటల్

# దుర్గా విలాస్

నాన్ వెజిటేరియన్ రెస్టారెంటు, ఫోను : 75461

గవర్నరుపేట, విజయవాడ-2

ఫోను : 75330

తేనీటి విందులకు సాటిలేనిది

# దుర్గా కాఫీ హౌస్

టీ పార్టీలకు - విందులకు మా ప్రత్యేకత

గవర్నరుపేట, విజయవాడ - 2

ఆదర్శ రైతు నాయకుడు

# స్వర్గీయ కిసాన్ వెంకట సుబ్బయ్య

రాజులు, ప్రభువులు వుండవచ్చును, పూడిపోవచ్చును ఒక క్షణంలో మళ్ళీ వుద్భవిస్తారు. కాని ప్రతిదేశము తన రైతాంగమును చూచుకొని గర్విస్తుంది. ఆ రైతాంగము నశించిన అది పరిహారములేని నష్టము.

—గోల్డుస్మిత్

ఈ మాటలు చెప్పింది వ్యవసాయం ప్రధాన వృత్తిగా వున్న భారతీయుడు కాదు. పారిశ్రామిక యుగానికి నాందిపలికిన ఆంగ్లదేశస్తుడు.

భారతీయులలో నేడు యీ విషయాన్ని గుర్తించినవారు ఎందరున్నారు. గుర్తించినా ధైర్యంగా చాటి చెప్పగల నాయకు లెంతమంది. దీనిని గుర్తించి ధైర్యంతో, స్థైర్యంతో అర్ధశతాబ్దిపాటు పోరాడిన ధీశాలి మన కిసాన్ వెంకట సుబ్బయ్యగారు.

వ్యవసాయమును ఒక వృత్తిగా భావించలేదు జీవిత విధానంగా పెట్టుకొన్నాడు "Agriculture is not a mere proffession but a way of living" అంటాడు ఆయన. కష్టం వచ్చినా నష్టం వచ్చిన ఎదుర్కొన్నాడు. రైతునాయకుడే కాదు మేడిపట్టి దున్నిన రైతు ఆయన. కొండ్ర వేసినా, మిరప బోది వేసినా తలపాపటిలాగా వంకరలేకుండ తిన్నగా వేసేవాడు. ఆయన వేషం, భాష ఆంధ్ర రైతును అద్దంపెట్టి చూపినట్టుగా వుండేది.

1944 వ సంవత్సరమునుండి 1969 వరకు అనేక ధాన్యోత్పత్తిదారుల సభలను జరిపించారు. రైతుకు గిట్టుబాటుధర ఎంతో కనీసపుధర ఎంత వుండాలో ఆకుమడిలో విత్తనాలు పోసినదగ్గరనుండి ధాన్యం యింటికి చేరేవరకు ఎంత ఖర్చు అవుతుందో నయాపైసలతోసహా లెక్కవేసి ఆసభలకు సమర్పించేవాడు. రాష్ట్రప్రభుత్వ ధాన్యాల కమిటీలో మూడు సంవత్సరాలు సభ్యులుగా వున్నారు. ఆ కమిటీలో వారు చేసిన వాదనలు యిచ్చిన సలహాలు అందరి అంగీకారాన్ని పొందాయి.

రైతులతోపాటు రైతు కూలీల సమస్యలనుగురించి కూడ ఆలోచించేవాడు ఆయన. భారతదేశంలో వ్యవసాయ కూలీల కనీస సౌకర్యాలు ఏమిటి? వాటిని చేకూర్చటం తూర్పుదేశాలలో సాధ్యమా అన్న విషయంపై అంతర్జాతీయ లేబరు ఆఫీసువారికి సమాచారం పంపవలసివచ్చింది. కేంద్రప్రభుత్వమువారు సలహా సంప్రదింపులకొరకై 1949లో ఢిల్లీకి ఆహ్వానించారు మనవెంకటసుబ్బయ్యగారిని.

1938 సంవత్సర ప్రాంతములోనే దివి తాలూకాలో ప్రతి గ్రామంలోను రైతు సంఘాలను స్థాపించారు.

రేడియో కార్యక్రమాలద్వారా పత్రికా ప్రకటనద్వారా అధికోత్పత్తి జరగదంటాడాయన. అధికోత్పత్తి జరగాలంటే రైతుకు గిట్టుబాటుధర వుండాలి. మీకెందుకు వెనుక మేమున్నాం అని వెన్నుతట్టి ప్రోత్సహించే ప్రభుత్వం వుండాలంటాడు ఆయన.

1944 లో జాతిపిత మహాత్మాగాంధీ పిలుపుపై ఆచార్య రంగా గారితో కలిసి వెళ్లి రెండు రోజులపాటు సేవాగ్రామంలో రైతు సమస్యల గురించి చర్చించారు మన వెంకటసుబ్బయ్యగారు. సేవాగ్రామంలో బాపూజీతో కలిసి గడిపిన ఆ రెండురోజులు ఆయన జీవితంలో మరపురాని దినాలు

1957 అక్టోబరు 9 వ తేదీన బందరులో చారిత్రాత్మకమైన సభలు జరిగాయి. కిసాన్ సమ్మేళనం ఆధ్వర్యంలో ఆ మహాసభలో ఆయనను చూచి పుష్పాంగి గానంచేసిన కవి హృదయం చూడండి

తే॥ గీ॥ రాష్ట్ర రైతాంగ సేవాభిలాష దక్క
అన్యమెఱుఁగని నిస్వార్థ నాయకుండు
వసుధ వెంకట సుబ్బయ్య వాయసుతుడు
రామరాజ్యంబు మన కేల రాకయుండు.

1963 లో రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు వచ్చింది. ఈ బిల్లులో రైతాంగం భూములనుకూడ "ఎస్టేటు"గా నిర్వచించారు. ఈ 17 వ రాజ్యాంగ సవరణబిల్లుకు వ్యతిరేకంగా తీవ్రమైన ఆందోళన లేవదీశారు. ఆంధ్రదేశంలో కిసాన్ సమ్మేళనం తరపున "పోస్టుకార్డు" ఉద్యమం లేవదీసి ప్రతి రైతుచేత తన అసమ్మతిని పార్లమెంటుకు పంపించారు. పూజ్య రాజాజీని ఆహ్వానించి విజయవాడలో రాజ్యాంగ సవరణకు వ్యతిరేకముగా బ్రహ్మాండమైన మహాసభలు జరిపించారు.

భూమిశిస్తు పెంచినప్పుడు పన్ను నిరాకరణోద్యమం నడిపి, రైతులచేత హైకోర్టులో దావాలు వేయించి గెలిపించారు

మురుగునీటిపన్ను విధించినప్పుడు ఆందోళన లేవదీశారు. ఆంధ్రదేశంలో ఆయనపాత్ర లేని రైతు వుద్యమం లేదు.

ఇంతేకాదు; రంగాగారు జైలులో వుండగా 1944 రైతాంగ రాజకీయ పాఠశాలను నడిపారు. ఘంటసాలలో 1952 లో చలపల్లిలో ఆయన నిర్వహించిన రైతాంగ పాఠశాల ఆయన కార్యదీక్షకు, దక్షతకు నిదర్శనం. రాష్ట్రం నలుమూలలనుండి 250 మంది విద్యార్థులు వచ్చారు ఆ పాఠశాలకు. మూడు వారాలపాటు జరిగింది యీ పాఠశాల అప్పటినుండి యిప్పటికి అంతటి పాఠశాలను ఎవరు నిర్వహించలేదు. ఆపాఠశాలలో తయారైనవారే శ్రీ కె రోశయ్య, యన్. వీరాచారి, వై. ఆర్. కె. రెడ్డి, సిద్దయ్యమూర్తి, జి. వెంకటసుబ్బయ్య మొదలగు ప్రముఖులు.

అధిక వ్యయ ప్రయాసల కోర్చి తన ఆరోగ్యమునుకూడా లక్ష్యపెట్టకుండా అనేక సంవత్సరములపాటు వాహిని వారపత్రిక నడిపారు.

ప్రపంచ రైతునాయకుడు ఆచార్య రంగాగారు మన కిసాన్ వెంకటసుబ్బయ్యగారిని గురించి ఏమంటున్నారో చూడండి : "ఇంతటి మాంధాత రైతు ఉద్యమానికి దొరికినందుకు బారత రైతాంగం అదృష్టవంతులు. వారు కుడిభుజమని చెప్పుకోగల్గుచున్నందులకు మా దంపతుల అదృష్టం. ఆంధ్రులలో యింతటి కార్యదీక్షాపరులున్నందుకు గర్వపడదాం".

శుభాకాంక్షలతో_

ఫోను: 21049

# GOOD WOOD

*Makers of*

**FURNITURE PAR EXCELLENCE**

ఆధునిక భవన అలంకరణకు,

సౌలభ్యానికి సరసమైన ధరలకు

అందమైన ఫర్నిచరు లభించును.

## టుబాకో కాలనీ,

గుంటూరు - 1 (ఆంధ్రప్రదేశ్)

మహాసభ జయప్రదాన్ని ఆకాంక్షిస్తూ -

Phone : 77080
Resi. : 73772

# స్టాండర్డ్ ఏజన్సీస్

ప్రకాశం రోడ్డు

గవర్నరుపేట :: విజయవాడ-2

★

ప్రఖ్యాతిగాంచిన -

* 'నైసర్' మరియు 'ప్యారీ' శానిటరీ సామాన్లకు
* స్టోన్‌వేర్ పైపులు, సిమెంటు పైపులు, జి. ఐ. పైపులు
* హైదరాబాదు ఏస్‌బెస్టాస్ (చార్మినార్) సిమెంటు రేకులు
* దుర్గాబ్రాండ్ సిమెంటు మొదలగునవి

సరసమైన ధరలకు లభించును.

శుభాకాంక్షలతో

# శ్రీ అరుణా ఆటోమొబైల్స్

బందరు రోడ్

**విజయవాడ - 520 002**

"మైకో" సామానులకు అనుమతింపబడిన డిస్ట్రిబ్యూటర్లు

ట్రాక్టర్ల ఫ్యూయల్ ఇంజక్షన్ పంపు, ఆటోమైజర్ల

విడిభాగములు సకాలములో నిర్ణీత ధరలకే

మావద్ద రిపేరుచేసి ఇవ్వబడును.

బ్రాంచి : కొత్తపేట, గుంటూరు

Tel : SRIDAMERA

Phone No. Mill;: 86350
8332

*With the best compliments from*

నాణ్యమైన పప్పులకు,

నూనెలకు ప్రసిద్ధిచెందిన

# దామెర కన్సెర్న్స్
# డాల్ & ఆయిల్ మిల్సు

కాంట్రాక్టర్సు :

దామెర శోభనాద్రయ్యా కో

విజయవాడ - 7.

శుభాకాంక్షలతో —

చెరకు రైతులకు

సకల సదుపాయాలను సమకూరుస్తూ

సరసమైన ధరను చెల్లించుతున్న

★ ★

గాయత్రీ ఖండసారి షుగర్స్

ప్రైవేట్ లిమిటెడ్

చక్కపల్లి - నూజివీడు తాలూకా

ఫోన్ : 7758·3

# శానిటరీ సిండికేట్

ప్రకాశం రోడ్ :: విజయవాడ - 2

ఆథరైజ్డు స్టాకిస్టులు :

బ్రిటిష్ పెయింట్స్ ఇండియా లిమిటెడ్ వారి

అన్నిరకముల పెయింట్సుకూ

**E. I. D.** ప్యారీ కంపెనీవారి శానిటరీ సామాన్లకు

మావద్ద ఆధునికమైన అన్నిరకముల డ్రయినేజి సామాన్లు, నీళ్ళ పైపులు

వాటి సామాన్లు, H & R Jhonsons Company వారి పింగాణి రాళ్ళు

హోల్‌సేల్‌గాను, రిటైల్‌గాను సరసమైన ధరలకు లభించును.

---

రాష్ట్ర ధాన్యోత్పత్తిదారుల మహాసభకు శుభాకాంక్షలతో—

# ఐడియల్ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్

న్యూఢిల్లీ

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్సు :

## శ్రీ శ్రీనివాస కార్పొరేషన్ Phone : 24194

13—1—12, Old Bank Road, GUNTUR - 522001

డర్స్‌బాన్ - 20 ఇసి

(నీటిలో కరిగిపోయెడి క్రిమి సంహారిణి)

మీ వరిపై వచ్చు కాండము తొలచు పురుగు, ఆకుముడత ఉల్లికోడు, సుడి తెగులు.
దోమకాటు, తాటాకు తెగులు, గ్రంధిబగ్‌లను అరికట్టుటకు డర్స్‌బాన్ - 20 ఇసిని
ఉపయోగించండి.

★ ట్రేడ్ మార్క్. డవ్ కెమికల్ కంపెనీ, యు. ఎస్. ఎ.

Phone : 21049

*With best compliments from :*

# JAY CEE AGRO CHEMICALS

**84, Tobacco Colony, Mangalagiri Road,**

**GUNTUR-1**

చీడపురుగులను సమూలంగా

నాశనము చేయుటకు

## జె. సి. బ్రాండ్

నాణ్యమైన క్రిమి సంహారక మందులు

వాడండి.

**DDT 10%  BHC 10% Dust  BHC 50%**

జాగర్లమూడి చంద్రమౌళి

వారి సంస్థ

రాష్ట్ర ధాన్యోత్పత్తిదారుల మహాసభల జయప్రదాన్ని ఆకాంక్షిస్తూ—

రైతు సోదరులారా !

మీ అమూల్యమైన పంటలను

# సీబా-గైగివారి

★ డెమక్రాన్ - 100

★ సువాన్ - 100 ఇ. సి.

★ సువాక్రాన్ - 40

★ కుమాన్ - 'ఎల్

లతో రక్షించండి.

— డిస్ట్రిబ్యూటర్స్ : —

## శ్రీ రాజేశ్వరీ ట్రేడర్స్

[ హెడ్డాఫీసు - ఫోన్ : 77759 ]

గోపాలరెడ్డి రోడ్డు : : విజయవాడ - 520 002

బ్రాంచి - ఫోన్ : 676. రెస్ట్‌హౌస్ రోడ్, భీమవరం P. O. ప॥ గో॥ జిల్లా

భారత ముద్రణాలయం, విజయవాడ - 2